
# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 89 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 9 జులై 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్





## అధ్యక్ష పోటీ నుంచి తప్పుకోను

### తనపై వ్యతిరేక ప్రచారాన్ని ఆపాలని బైడెన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, జులై 8 (ప్రభాత ఉదయం): ఒక పక్క అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్షుడు జో బైడెన్ తప్పుకుంటారని విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది. దానికి తోడు అయన అభ్యర్థిత్వం వదులుకోవాలంటూ సొంత పార్టీలోనే నిరసన గళాలు అధికం అవుతున్నాయి. తానే డెమోక్రాటిక్ అభ్యర్థిగా రంగంలో ఉంటానని ఇప్పటికే స్పష్టం చేసిన బైడెన్ ఇలాంటి ప్రచారానికి ముగింపు పలకాలని పార్టీ వర్గాల వారికి మరోసారి గట్టిగా చెప్పారు.

# వైఎస్ స్ఫూర్తితోనే ఆరు గ్యారెంటీల అమలు



### ఆయన పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు అధికారం

### పార్టీకోసం కష్టపడ్డవారికి పదవులు ఇస్తాన్నామన్న సిఎం

### ఆగస్ట్ 15 కల్లా రుణమాఫీ చేసి తీరుతామన్న భట్టి

### వైఎప్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల నివాళి

హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం): దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన జయంతిని పురస్కరించుకుని సెం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు నివాళి అర్పించారు. వైఎస్ విగ్రహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులర్పించారు. వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా బంజారాహిల్స్‌లోని సిటీ సెంటర్ వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అనంతరం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి, కేవీపీ రామచంద్రారవు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సంక్షేమాన్ని గుర్తు చేసేది వైఎస్సార్ పాలన అని, వైఎస్ ముద్ర పేదల గుండెల్లో బలంగా ఉందని, ఆరు గ్యారంటీలకు వైఎస్ఆర్ స్ఫూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పాదయాత్రతో గతంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇటీవల రాహుల్ గాంధీ పాదయాత్రతో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. రాహుల్‌ను ప్రధాని చేయాలని వైఎస్ఆర్ సంకల్పించారు. రాహుల్‌ను ప్రధానిని చేస్తేనే ..మిగతా 2లో



## పెద్ద ఎత్తున నామినేటెడ్ పోస్టుల భర్తీ

### వివిధ కార్పోరేషన్లకు చైర్మన్‌ల నియామకం

### టీఎస్ఐఐసీ చైర్‌పర్సన్‌గా జగ్గారెడ్డి సతీమణి నిర్మలా రెడ్డి

### అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

### మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఈరవత్రి అనీల్

హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం): ఎంతో కాలంగా ఊరిస్తూ వస్తున్న కార్పొరేషన్ల పదవులను కాంగ్రెస్ సర్కార్ ఎట్టకేలకు భర్తీచేసింది. పలు కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. టీఎస్ఐఐసీ చైర్‌పర్సన్‌గా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మలా రెడ్డిని నియమించింది. అదేవిధంగా భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనీల్‌ను మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. మొత్తం 34 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జీవో విడుదల చేశారు. వీరంతా రెండేండ్ల పాటు పదవుల్లో కొనసాగనున్నారు. ఇందులో భాగంగా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా అన్వేష్ రెడ్డి, ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ..మిగతా 2లో

## భారతీయులకు తగ్గిన ఈబీ-5 వీసాల జారీ

న్యూఢిల్లీ, జులై 8 (ప్రభాత ఉదయం): అమెరికాలో పెట్టుబడులు పెట్టేవారికి ఇచ్చే ఈబీ-5 వీసాలు పొందుతున్న భారతీయుల సంఖ్య గత ఎనిమిది నెలలుగా తగ్గుతున్నది. 2024 ఆర్థిక సంవత్సరం మొత్తంగా చూసుకుంటే ఈబీ-5 వీసాలు పొందిన భారతీయుల సంఖ్య ముందు ఏడాది కంటే పెరిగినప్పటికీ, గత ఏడాది అక్టోబరు నుంచి ఈ ఏడాది మే వరకు మాత్రం 22 శాతం మేరకు తగ్గిపోయింది.



## అసోంను వదలని వరదలు



### కజిరంగ పార్క్‌లో వన్యప్రాణుల మృత్యువాత

### జంతువుల రక్షణకు శ్రమిస్తున్నామన్న సిఎం హిమంత బిశ్వశర్మ

గువాహటి, జులై 8 (ప్రభాత ఉదయం): అస్సాంలో వరదల బీభత్సం కొనసాగుతోంది. ఆరున్నర లక్షల మంది ఈ వరద బారినపడ్డారు. ఈ వరదల వల్ల అక్కడి కజిరంగ నేషనల్ పార్క్‌లోని 129 వన్యప్రాణులు మృత్యువాత పడినట్లుగా అధికారులు వెల్లడించారు. కజిరంగా నేషనల్ పార్క్‌లోకి భారీగా చేరిన వరద నీటిలో ఖడ్గమృగం ఇబ్బందిపడుతున్న వీడియోను రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఇటీవల కజిరంగాలో వరద పరిస్థితుల గురించి తెలుసుకుంటున్నప్పుడు, వరద నీటిలో చిక్కుకొని ఒంటరిగా ఉన్న ఓ ఈ ఖడ్గ మృగాన్ని గమనించి, దానిని వెంటనే రక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించాను. రాష్ట్రాన్ని ముంచెత్తుతున్న వరదలు మానవులకు, వన్యప్రాణులకు ప్రమాదకరంగా మారాయి. ప్రజల సంరక్షణార్థం రాష్ట్రంలోని ..మిగతా 2లో



## బీఆర్ఎస్‌కు మరో షాక్

### కారు దిగిన ఎమ్మెల్సీ చల్లా

### సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ

హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. అలాగే ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా ఒకేసారి 'కారు' దిగేశారు. దీంతో పార్టీ నుంచి వెళ్లిపోయేవారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతూనే ఉంది. అటు కాంగ్రెస్‌లో చేరికలు పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా తాజాగా మరో ఎమ్మెల్సీ బీఆర్ఎస్‌ను వీడటానికి సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్సీ చల్లా భేటీ అయ్యారు. అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సాగు నీరు అందించే నెటెంపాడు, ఆర్డీఎస్ ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని సీఎంను ఎమ్మెల్సీ కోరారు. ఈ రోజు లేదా రేపు కాంగ్రెస్‌లో చల్లా చేరే అవకాశం ఉంది. అయితే ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండటం తో ఏమీ చేయలేని స్థితిలో గులాబీ పార్టీ ఉండిపోయింది.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### భవిష్యత్ తరానికి మంచి వాతావరణం ఇవ్వాలి

### వనమహోత్సవంలో మొక్కలు నాటిన మంత్రి పొన్నం



హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం): మొక్కలు నాటడం అంటే భవిష్యత్తు తరాలకు సహకారం అందించడమని, పర్యావరణానికి కాపడుకోవడమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేసినా ప్రజల సహకారం అవసరమని తెలిపారు. మొక్కలు నాటడమే కాదు వాటి నిర్వహణా బాధ్యతను కూడా ప్రజలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం సమాజంలో బాధ్యత అని గుర్తు చేశారు. కాలుష్యం పెరిగితే వచ్చే తరం మనల్ని క్షమించదని ప్రజలందరూ వారి వారి కుటుంబ సభ్యులు బంధువుల పేరుతో వచ్చిమొక్కలు ..మిగతా 2లో

## ట్రాన్స్‌జెండర్స్‌కు ప్రోత్సాహకాలు అందిస్తాం

### స్వయం సమృద్ధికి తోడ్పాటు ఇస్తాం: కోమటిరెడ్డి



నల్లగొండ, జులై 8 (ప్రభాత ఉదయం): ట్రాన్స్‌జెండర్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామని అన్నారు.. చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతులకు,ట్రాన్స్ జెండర్స్‌కి స్వయం ఉపాధి కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. స్వచ్ఛంద సంస్థలు మహిళల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తున్నారని చెప్పారు. కోమటిరెడ్డి ..మిగతా 2లో

## డిఎస్సీని మూడు నెలలు వాయిదా వేయాలి

### స్కూల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన

హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం): తెలంగాణలో నిరుద్యోగుల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. డీఎస్సీ రాతపరీక్షలను మూడు నెలల పాటు వాయిదా వేయాలంటూ డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని నిరుద్యోగులు ముట్టడించారు. దీంతో లక్డీకాపూల్‌లోని ఆ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. రోడ్డుపై బైఠాయించిన నిరుద్యోగులు తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు దిగిన డీఎస్సీ అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ.. ..మిగతా 2లో



# యుద్ధప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ

**అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు**
**ఐఎస్‌బి తరహాలో బోర్డు ఏర్పాటుకు చర్యలు**
**విద్యారంగ, పారిశ్రామిక ప్రముఖులకు సూచన**
**ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ సందర్శించిన సిఎం రేవంత్**



హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23 లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవలప్మెంట్ పై సమావేశ మయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐ.ఎస్.బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. నిర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఔనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.



## ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

**మౌలిక సదుపాయాలపై ఫార్మా కంపెనీలకు బాధ్యతలు**
**కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి దామోదర చర్చలు**

హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం): ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనలకు ఫార్మా కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశం నిర్వహించారు. గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల పూర్వ వైభవానికి సామాజిక బాధ్యతగా ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులను విరివిగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ప్రాధాన్యత రంగాలైన పేషెంట్ కేర్, శానిటేషన్, డైట్, బయోమెడికల్ వేస్టేజ్, డ్రింకింగ్ వాటర్ సప్లైలతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించటానికి అవసరమైన సిబ్బంది, విద్య, వైద్య రంగాలతో పాటు గర్ల్ ఛైల్డ్ ఎడ్యుకేషన్ లాంటి అంశాలలో ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ ఫండ్స్‌ను అందించాలని కోరారు. మంత్రి విజ్ఞప్తి మేరకు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల బలోపేతానికి ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ విధులను విడుదల చేసేందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. రాష్ట్రంలోని 12 ప్రముఖ ఫార్మా కంపెనీల ప్రతినిధులు ఈ వారంలో ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులను స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో ప్రాధాన్యత కలిగిన అంశాలపై టెక్నికల్‌గా నివేదికను సమర్పిస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో రోగులకు అవసరమైన, నాణ్యమైన, మెరుగైన సేవలను అందించేందుకు, మౌలిక సదుపాయాలు, మానవ వనరుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల సూపరిండెంట్లను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.

## వైఎస్ స్ఫూర్తితోనే ఆరు గ్యారెంటీల అమలు

మొదటి పేజీ తరువాయి...

పేదలకు సంక్షేమం అందుతుంది. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే రాహుల్‌ను ప్రధానిని చేసే విధంగా మనం ముందుకెళ్లాలని అన్నారు. వైఎస్ఆర్ ఆశయం అంటే సంక్షేమం, అభివృద్ధి. మూసీ ప్రక్షాళన చేయాలనే ఆలోచన వైఎస్ఆర్ స్ఫూర్తితోనే ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన వారికి ఛైర్మన్ పదవులు ఇచ్చాం. ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్లేవారు వైఎస్ వారసులు కాదు. పీసీసీ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాలు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నా అని రేవంత్ తెలిపారు.దేశానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన లక్ష్యమని వైఎస్ అనేవారని, కాలం కాటువేసిందో, దురదృష్టం వెంటాడిందో గానీ రాహుల్ ప్రధాని కాకముందే వైఎస్ చనిపోయారని రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ పాదయాత్రకు స్ఫూర్తి వైఎస్ చేసిన పాదయాత్ర అని, రాహుల్ పాదయాత్ర కూడా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమని అన్నారు. రాహుల్ ప్రధాన ప్రతిపక్ష నేతగా రాణిస్తున్నారని, ప్రధాని పదవికి రాహుల్ ఒక్క అడుగు దూరంలోనే అన్నారని, రాహుల్ ప్రధాని కావడం నేటి చారిత్రక అవసరమన్నారు. కష్టపడి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని, ఆయనను ప్రధాని చేయడానికి కృషి చేసేవారే వైఎస్ వారసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్ళేవారు వైఎస్ వారసులు కాదన్నారు. రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు 35 మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామన్నారు. ఒక్కరు కూడా పైరవీకారులు లేరని, ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా నడుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వైఎస్‌లాగా ప్రజల కోసం పని చేస్తామని తెలిపారు. వైఎస్ ప్రజల హృదయాల్లో ఉన్నారన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదవాళ్ళు కలలో కూడా ఊహించని విధంగా సంక్షేమాన్ని పొందారని గుర్తుచేశారు. వైఎస్ ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. రాబోయే రెండు దశాబ్దాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోసం నాయకులందరం కలిసికట్టుగా ఉందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో భారీ చేరికలు జరుగుతున్నాయన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతామని తేల్చి చెప్పారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తల ఎత్తుకొని తిరిగేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ పాత నాయకులందరూ పార్టీలోకి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## అసోంను వదలని వరదలు

మొదటి పేజీ తరువాయి...

సహాయక బృందాల బృందం 24 గంటలు శ్రమిస్తున్నాయని శర్మ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. వరదల కారణంగా ఇప్పటివరకు 6 ఖడ్గమృగాలు, 100 హాగ్ జింకలు, రెండు సాంబార్, ఒక ఒట్టర్ సహా 114 వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోయాయి. మరికొన్ని హాగ్ జింకలు, ఖడ్గమృగాలు, సాంబార్ సహా 96 వన్యప్రాణులను రక్షించారు. కాగా 2017 సంవత్సరంలో సంభవించిన భారీ వరదలకు ఈ పార్క్‌లోని 350 వన్యప్రాణులు మృత్యువాత పడ్డాయి. ఈ ఏడాది వరదలకు రాష్ట్రంలో 24 లక్షల మంది ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర దాని ఉప నదులు ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. కమ్రూప్ జిల్లాలో కొండ చరియలు విరిగిపడడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. వరదలు, కొండచరియలు విరిగిపడడం, తుపానుల కారణంగా ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 64కి చేరింది.

## డిఎస్సీని మూడు నెలలు వాయిదా వేయాలి

మొదటి పేజీ తరువాయి...

డీఎస్సీ, గ్రూప్-2కు సంబంధించి ఏది వాయిదా వేయాలో అధికారులు నిర్ణయిస్తారని పేర్కొన్నారు. అయితే గ్రూప్-2నే వాయిదా పడుతున్నట్లు అధికారులు మీడియాకు లీకులిచ్చారు. డీఎస్సీ రాత పరీక్షల షెడ్యూల్ కూడా విడుదలైంది. ఈ ఎగ్జామ్స్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ రాతపరీక్షలకు స్లాట్‌లు కూడా ఖరారు కావడంతో డీఎస్సీని వాయిదా వేయ లేమని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నట్లు సమాచారం.ఈ పరిణామాల నేపథ్యంలో గ్రూప్-2నే వాయిదా పడుతుందని కథనాలు వచ్చాయి. అయితే డీఎస్సీ అభ్యర్థులు మాత్రం.. డీఎస్సీనే వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారు. రాజధానితో పాటు ఆయా జిల్లా కేంద్రాల్లో కూడా డీఎస్సీ అభ్యర్థులు తమ నిరసనలను కొనసాగిస్తున్నారు.



## పెద్ద ఎత్తున నామినేటెడ్ పోస్టుల భర్తీ

మొదటి పేజీ తరువాయి...

ఛైర్మన్‌గా కాసుల బాలరాజు,జంగా రాఘవరెడ్డి- ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ, మానాల మోహన్‌రెడ్డి- రాష్ట్ర సహకార సంఘం ఛైర్మన్, రాయల నాగేశ్వరరావు- గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్- ముదిరాజ్ కార్పొరేషన్, మెట్టు సాయికుమార్- మత్స్య సహకార సమాఖ్య రియాజ్- గ్రంథాలయ పరిషత్, పొదెం వీరయ్య- అటవీ అభివృద్ధి సంస్థ, కాల్వ సుజాత- ఆర్యవైశ్య కార్పొరేషన్, గురునాథ్ రెడ్డి- పోలీసు హౌసింగ్ కార్పొరేషన్,గిరిధర్ రెడ్డి- సెట్విన్ ఛైర్మన్, జనక్ ప్రసాద్- కనీస వేతనాల అడ్వైజరీ బోర్డ్,విజయ బాబు- వ్యవసాయాభివృద్ధి కార్పొరేషన్,రాయుడు సత్యనారాయణ- హాండిక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, అనితా ప్రకాశ్ రెడ్డి- ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, మన్నె సతీశ్ కుమార్- టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జబ్బార్- మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్, అలేఖ్య పుంజాల- సంగీత నాటక అకాడమీ.ఈరవత్రి అనీల్- మైనింగ్ కార్పొరేషన్, పల్లా నర్సింహారెడ్డి- అర్బన్ డెవలప్‌మెంట్, ఇనగాల వెంకట్రామిరెడ్డి- కుడా ఛైర్మన్,నరేందర్ రెడ్డి- శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ,పటేల్ రమేశ్ రెడ్డి- స్టేట్ టూరిజమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంఏ ఫహీమ్- తెలంగాణ ఫుడ్స్ బండారు శోభారాణి- ఉమెన్స్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్,ఎం. వీరయ్య- వికలాంగుల కార్పొరేషన్, కే.శివసేనా రెడ్డి- స్పోర్ట్స్ అథారిటీ,ఎన్. ప్రీతమ్- షెడ్యూల్డ్ క్యాస్ట్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్,నూతి శ్రీకాంత్- బీసీ కోఆపరేటివ్ ÷నాన్స్ కార్పొరేషన్, బెల్లయ్య నాయక్- ఎస్టీ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కే. తిరుపతి- గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్, జే. జైపాల్- వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థలకు ఛైర్మన్లుగా నియమితులయ్యారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మొదటి పేజీ తరువాయి...

నాటాలని కోరారు. మొక్కలు నాటడం ఆడంబరం కాదని ప్రజలందరూ చిత్తశుద్ధితో వనమహోత్సవంలో పాల్గొనాలని సూచించారు. గత 10 ఇళ్లలో నాటిన మొక్కల వివరాలు అవసరం లేదని వచ్చే పదేళ్లలో మేము నాటే మొక్కలను ప్రజలు చూస్తారని చెప్పారు. గతంలో నాటిన మొక్కలపై పిట్టలు గూళ్లు కూడా పెట్టలేదని విమర్శించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో సమాజానికి మంచి మంచి చేసే మొక్కలను తీసుకువచ్చి పెంచుతమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో వన మహోత్సవం కార్యక్రమం జరిగింది. జీహెచ్‌ఎంసీలోని 56 ప్రాంతాల్లో 7,134 మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. వనమహోత్సవంలో భాగంగా జీహెచ్‌ఎంసీలోనే 30 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణను ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రామాంతపూర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మొక్క నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పిట్టలు గూళ్లు పెట్టలేని మొక్కలు నాటి గత ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృథా చేసింది. కాలుష్యం పెరిగితే భవిష్యత్ తరం మనల్ని క్షమించదు. మొక్కలు నాటడం ప్రభుత్వ బాధ్యతే అని కాకుండా.. ప్రజలు కూడా ముందుకు రావాలని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. 30 సర్కిళ్లలో ఇవాళ 7000 పైగా మొక్కలు నాటనున్నట్లు మేయర్ విజయలక్ష్మి వెల్లడించారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం పదేళ్లలో అటవీ విస్తీర్ణం 147 శాతం పెరిగింది. 33.15 చదరపు కిలోమీటర్ల నుంచి 81.81 చదరపు కిలోమీటర్లకు పచ్చదనం పెరిగినట్లు గణాంకాలు వెల్లడించాయి

## ట్రాన్స్‌జెండర్స్‌కు ప్రోత్సాహకాలు అందిస్తాం

మొదటి పేజీ తరువాయి...

ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమనికి 2 లక్షల రూపాయల విరాళం అందజేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. సమాజంలో ట్రాన్సజెండర్స్ ను చూస్తుంటే బాధ కలుగుతుందన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ఈ కార్యక్రమం తోడ్పాటు అవుతుందని చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. శిశు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల పథకాలు అమలు చేస్తుందన్నారు. పాఠశాలలో బాలికల టాయిలెట్స్, క్లాస్ రూమ్స్, సౌకర్యాల కల్పన కోసం నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. .



భూత్పూర్ రాజీవ్ స్వగృహ కాలనీలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## పర్యావరణ పరిరక్షణ కోసం నడుము కట్టాలి: ఎమ్మెల్యే జిఎంఆర్

**పేద ప్రజల పెన్నిధి డాక్టర్ వైయస్సార్: ఎమ్మెల్యే జిఎంఆర్**

మహబూబ్ నగర్,జూలై8(ప్రభాత ఉదయం) పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ నడుము కట్టాలని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని రాజీవ్ స్వగృహ లో మొక్కలు నాటి, అనంతరం తాటిపత్రి గ్రామం టేకులగుట్ట వద్ద వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు , అధికారులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నాటారు.

**పేదల పెన్నిధి డాక్టర్ వైయస్సార్: ఎమ్మెల్యే జిఎంఆర్**

పేదల పెన్నిధి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ కొనియాడారు. సోమవారం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్" వైయస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే జియంఆర్ నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వర్గీయ మాజీ సీఎం వైయస్సార్ కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## రష్యా చేరుకున్న ప్రధాని మోడీకి ఘన స్వాగతం

**ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలకు మోడీ యత్నం**

మాస్కో, జులై 8 (ప్రభాత ఉదయం): ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. మోదీ కోసం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇవాళ రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. రష్యా ఐదవ తరం ÷టైర్ జెట్ సుఖోయ్ 57కు సంబంధించి ఇద్దరు నేతలు చర్చించ నున్నారు. యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారు చేయడంపై ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. ప్రధాని మోదీ రష్యా పర్యటనలో రక్షణ, చమురు రంగాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. ద్వైపాక్షిక సదస్సు పేరుతో మోదీ-పుతిన్ భేటీ జరుగుతున్నప్పటికీ.. ఈ సమావేశం ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. చెన్నై-వ్లాడివోస్టాక్ కారిడార్‌లో పెట్టుబడి ప్రణాళిక కూడా సిద్ధంగా ఉంది. రష్యా పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ అక్కడి ప్రవాస భారతీయులతో సమావేశం కానున్నారు.



భారతీయ సమాజాన్ని కూడా కలవనున్నారు. భారత్, రష్యాలు తమ ఆర్థిక సంబంధాలను పటిష్టం చేసుకునేందుకు దీర్ఘకాలిక దృక్పథాన్ని అనుసరిస్తున్నాయి. దీనిపై దృష్టి సారిస్తూ ఇరు దేశాలు ముందుకు సాగుతున్నాయి. భారతదేశం రష్యాను తన బలమైన స్నేహితుడిగా భావిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. వాటిలో ప్రధానంగా ÷టైర్ జెట్ ÷సూజ-57పై ఒప్పందం. భారతదేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్రమకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. మ్యాంగో ఆర్మర్-పియర్సింగ్ ట్యాంక్ రౌండ్ ఫ్యాక్టరీ డీల్, సైనిక లాజిస్టిక్స్ ఒప్పందంపై చర్చ, ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు ప్రాధాన్యత, ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చర్చ, రక్షణ, చమురు, గ్యాస్‌కు సంబంధించిన అంశాలపై ఇద్దరు నేతలు చర్చించనున్నారు. 2019 తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత తొలిసారిగా పుతిన్ ఆహ్వానం మేరకు మోదీ మాస్కో వెళ్తున్నారు. మాస్కోలో నివసిస్తున్న భారతీయులు ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలకనున్నారు. గత 10 ఏళ్లలో ప్రధాని మోదీ రష్యాలో పర్యటించడం ఇది ఆరోసారి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు 22వ భారత్-రష్యా వార్షిక సదస్సులో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. రష్యా పర్యటన ముగించుకుని మోదీ 9వ తేదీన ఆస్ట్రియాకు వెళ్తారు. రెండు రోజుల పాటు ఆస్ట్రియాలో పర్యటించనున్నారు. 41 ఏళ్ల తర్వాత భారత ప్రధాని ఆ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి.

# అనుమతుల నిబంధనలు విస్మరిస్తే భవనాలు కూల్చివేస్తాం

### టౌన్ ప్లానింగ్ ఏసిపి అబ్దుల్ ఖాదర్

**అనుమతులు ఒకలా తీసుకొని నిర్మాణాలు మరోలా చేపడితే భవనాలను సీజ్ చేస్తాం**

**రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి అబ్దుల్ ఖాదర్**



అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవంతిని సీజ్ చేసిన జీహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు

రాజేంద్రనగర్, జులై 8 (ప్రభాత ఉదయం): నిబంధనలకు విరుద్ధంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నిర్మాణాల తంతు యథేచ్ఛగా కొనసాగుతోంది. అనుమతులేమో గృహ నిర్మాణం కోసం తీసుకుని నిర్మాణాలు మాత్రం వారికి నచ్చినవిధంగా నిర్మిస్తున్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి కోఆపరేటివ్ సొసైటీలో 400 గజాల స్థలంలో జి ప్లస్ టు అనుమతులు తీసుకొని మరో రెండు అంతస్తులు అదనంగా వేస్తున్న భవనాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సీజ్ చేశారు. స్టిల్టు, గ్రౌండ్ ప్లస్ రెండు ఫ్లోర్లకు మాత్రమే అనుమతి ఉన్న భవనంపై గతంలో ఫిర్యాదులు రావడంతో జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేశారు. అయినప్పటికీ భవన యజమానుదారులు అధికారుల మాటను పెడచవిన పెట్టి తిరిగి నిర్మాణాలు చేపట్టారు. దీంతో సోమవారం రాజేంద్రనగర్ ఏసిపి అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కబీరుల్లా ఖాన్ తో కలిసి భవనాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి ఖాదర్ మాట్లాడుతూ... అనుమతులు ఒకలా తీసుకొని నిర్మాణాలు మరోలా చేపడితే సహించేది లేదని అలాంటి భవనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. శ్రీదేవి కోఆపరేటివ్ సొసైటీలో మరిన్ని భవనాలను గుర్తించినట్టు వాటిని సీజ్ చేస్తామని తెలిపారు.



కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డితో మధ్యాహ్న భోజనం వంటకం నిర్వాహకులు సమస్యలు వివరిస్తున్న మహిళలు

## మా ఉపాధికి నష్టం చేయకండి

### మిడ్ డే మీల్స్ కార్మికులు

**మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కేంద్రమంత్రికిషన్ రెడ్డికి వినతి..**

రాజేంద్రనగర్,జులై 08(ప్రభాత ఉదయం) మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శంషాబాద్ మండలానికి చెందిన మహిళలు కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు కలిశారు.నాంపల్లి బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంషాబాద్ కు చెందిన అక్షయ పాత్ర కార్మికులు కిషన్ రెడ్డిని కలిసి సమస్యలను వినిపించారు.మధ్యాహ్న భోజన పథకం ద్వారా 22 సంవత్సరాల నుంచి మిడ్ డే మీల్స్ కార్మికుల పని చేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.గతంలో 4 మండలాలైన శేరిలింగంపల్లి, మొయినాబాద్, గండిపేట, రాజేంద్రనగర్ లను అక్షయ పాత్రకు ఇవ్వడం జరిగిందని కిషన్ రెడ్డి వివరించారు.శంషాబాద్ మండలాన్ని కూడా అక్షయ పాత్రకు ఇవ్వటానికి ప్రభుత్వం కుట్ర పండుతుందని వినతి పత్రం అందజేయడం జరిగింది.మధ్యాహ్న భోజన పథకం మిడ్ డే మీల్స్ కార్మికులందరూ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డికి కార్మికులు గోడు వినిపించుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అన్యాయం చేయకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు.



అత్తాపూర్ వద్ద మూసి ఒడ్డున కార్పొరేటర్ సంగీత తో కలిసి మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మొక్కలు నాటడం సామాజిక బాధ్యత: కార్పొరేటర్ సంగీత**

**పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి: వనం శ్రీరామ్ రెడ్డి**

రాజేంద్రనగర్,జులై 08(ప్రభాత ఉదయం) పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా నియోజకవర్గంలోని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ,మణికొండ మున్సిపాలిటీలో నాయకులు,సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ తో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని ఆయన అన్నారు.పచ్చదనం గొప్పతనం ప్రతిఒక్కరికి తెలియాలన్నారు.మానవ తప్పిదాల కారణంగా కాలుష్యం పెరిగి భూమికి పెను ప్రమాదం జరిగే అవకాశముందని, పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉందన్నారు.పర్యావరణాన్ని సుస్థిరంగా కాపాడుకోవడం కూడా మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకుని భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు.ప్రతి ఇంటిలో తప్పనిసరిగా 6 మొక్కలు పెట్టుకోవాలని, ప్రతి ఒక్కరు తన గురించి,తన ఆరోగ్యం గురించి చెట్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటితేనే మానవ మనుగడ సుసాధ్యమవుతుందన్నారు. మానవ మనుగడ సాఫీగా సాగాలంటే పర్యావరణం సమతుల్యంగా ఉండాలన్నారు.మన రోజువారి జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.మానవాళి అవసరాల కోసం చేపడుతున్న చర్యలు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయన్నారు.మనం పర్యావరణాన్ని రక్షించుకుంటే పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు.మనం పీల్చే గాలి స్వేచ్ఛగా ఉండాలన్నా ..ప్రతిరోజు మొక్కలకు నీళ్లు పోసే విధంగా పిల్లలకు అలవాటు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రతి ఒక్కరు నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపి కాలుష్యరహితంగా తీర్చిదిద్దుకోవడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్,డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరామ్ రెడ్డి,చెరుకు అమరేందర్, గుర్రంపల్లి యాదగిరి,వనం నరసింహ మాదిగ, శెట్టి గారి నరేందర్ రావు,బంగి శీను,మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్నేహిత హిల్స్ లో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి లు

## స్నేహిత హిల్స్‌లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

### మేయర్ ఎం లతా ప్రేమ్ గౌడ్

బండ్లగూడ, జూలై8(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్నేహిత హిల్స్ కాలనీ లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తానని మేయర్ ఎం లతా ప్రేమ్ గౌడ్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 14వ వార్డులో 30 లక్షల రూపాయలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ ఆసియా కాజాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ... బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో సమగ్రంగా అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు వెంకటరెడ్డి, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజు వర్ధన్, శేఖర్, మాధవి ,హరిత, విజయ లక్ష్మి ,లత, మాధురి, మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

**కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా**

## డాక్టర్ ఎం.హనుమంత రెడ్డి ఎంపిక

**అభినందించిన పలువురు ప్రముఖులు**



శంషాబాద్, జూలై 8( ప్రభాత ఉదయం) కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా (సి. ఎస్. ఐ ) తెలంగాణ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా శంషాబాద్ మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ కార్డియాలజిస్ట్ బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రి డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి ఎంపికయ్యారు. కార్యనిర్వాహక సభ్యుడుగా ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సి ఎస్ ఐ ని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సి ఎస్ ఐ ని బలోపేతం చేయడం ద్వారా గుండె సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని హనుమంత రెడ్డి వివరించారు. శంషాబాద్ లోని పలు విద్యాసంస్థల్లో ఇప్పటికే గుండెపోటు పై సిపిఆర్ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. సి ఎస్ ఐ కార్యనిర్వాహక సభ్యుడిగా ఎంపికైన డాక్టర్ హనుమంత రెడ్డిని శంషాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ డాక్టర్ ప్రేమ్ రాజు యాదవ్. డాక్టర్ రామకృష్ణారెడ్డి తదితరులు అభినందించారు.



విద్యార్థినికి కరాటే బెల్టు ప్రదానం చేసి సర్టిఫికెట్ అందచేస్తున్న అత్తాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రదానోపాధ్యాయురాలు శ్రీలత

## కరాటేలో అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీల ప్రతిభ

బుద్వేల్, జూలై8(ప్రభాత ఉదయం): సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో ఇటీవల జరిగిన కరాటే బెల్ట్ టెస్ట్ లలో అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు పాల్గొని ప్రతిభ కనబరిచారు. జపాన్ కరాటే ఫెడరేషన్ చీఫ్ సెన్సాయ్ ఎం.పాషా ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు . పోటీలలో అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్నేహ, కోమల్ , హారిక, గీతాంజలి, చాందినీ అనే విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వారికి సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత చేతుల మీదుగా బెల్టులను అందజేశారు . కరాటే నేర్పించిన మహేష్, ఎం.పాషా లను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## నేడు హిమాయత్ సాగర్ సెక్షన్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

బండ్లగూడ, జూలై8(ప్రభాత ఉదయం) హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్ల నిమిత్తం కాళీ మందిర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు భవాని కాలనీ, లిబ్డం విల్లాస్ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి శ్రీనివాస్ తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

### యువనేత మాడూరి ప్రభాకర్ రెడ్డి



శివరాంపల్లి వద్ద డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న యువనేత మాడూరి ప్రభాకర్ రెడ్డి

రాజేంద్రనగర్, జులై 8 (ప్రభాత ఉదయం): దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రాజేంద్రనగర్ సర్కిల్ సీనియర్ నాయకులు మాడూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి ని పురస్కరించుకొని శివరాంపల్లి చౌరస్తాలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్షేమం అంటే వైయస్సార్ ఏ గుర్తుకొస్తారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా విద్యార్థుల జీవితాలు మార్చిన గొప్ప నాయకుడు వైఎస్ అని కొనియాడారు. వైయస్సార్ భౌతికంగా ప్రజల మధ్య లేకున్నా ఆయన స్ఫూర్తి బ్రతికే ఉంటుందన్నారు. వైయస్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, పోయిలా జీవన్ దాస్, సోమ శ్రీనివాస్ గుప్తా, నాగని సురేష్, సాన హరీష్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 10న చేపట్టనున్న కార్మికుల కోరికల దినోత్సవంను విజయవంతం చేయాలి

### కరపత్రాల విడుదల పంపిణీ చేసిన సీఐటీయూ నాయకులు



కరపత్రాలను విడుదల చేస్తున్న జె. రుద్రకుమార్, తదితరులు

బుద్వేల్, జూలై8(ప్రభాత ఉదయం) : ఈనెల 10వ తేదీన కార్మికుల కోరికల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జె. రుద్రకుమార్ తెలిపారు. అందుకు సంబంధించిన కలపత్రాలను సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జాజాల రుద్రకుమార్, కోశాధికారి భాస్కర్. ప్రవీన్ లు హాజరై మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 2024 జులై 10న కార్మికుల కోరికల దినోత్సవం చేయాలని నిర్ణయించార న్నారు. అందులో భాగంగా 10వ తేదీన కాటేదాన్ పారిశ్రామిక కేంద్రాలలో జరిగే ర్యాలీ, ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులందరూ కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గత పదేళ్లగా సాగించిన సంస్కరణలు ప్రైవేటీకరణ విధానాలను ఇంకా వేగవంతం చేసి దేశ సంపదను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పచెప్తా ఉందని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో గెలిచిన ఎంపీలు పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేయకముందే మతోన్మాదా కార్పొరేట్ శక్తుల లాభాలు సాధించి పెట్టింది బీజేపీ ప్రభుత్వం అన్నారు. కార్మికుల ఈపీఎఫ్ బకాయి చెల్లింపులో యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించిందన్నారు. ఇలా అనేక రంగాల కార్మికుల అందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, కర్మెంటు పరిశ్రమలలో కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. 2023 డిసెంబర్ 7న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలతో పాటు ఉద్యోగ కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని, వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. జీహెచ్ఎంసీ , మున్సిపాలిటీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ట్రాన్స్‌పోర్ట్, ఆటో కార్మికులు ఉచిత బస్సు ప్రయాణం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కావలి, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, .స్కీం వర్కర్స్. కాంటాక్ట్ .ఔట్సోర్సింగ్ అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కాలయాపన చేయవద్దని వారు డిమాండ్ చేశారు. కార్మికులందరూ భారీ ఎత్తున కదిలి వచ్చి కార్మికుల సమస్యల మీద జరుగుతున్న డిమాండ్స్ డే ను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు జాంగిర్. మల్లేష్. లక్ష్మణ్. దత్తు .శశికాంత్ .సచిన్ .తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి గుండె చప్పుడు వైఎస్ఆర్



ఉడంగడ్డలో వై ఎస్ ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ. సదాలక్ష్మి



బుద్వేల్ బన్సీలాల్ నగర్ చౌరస్తాలో వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరిస్తున్న మాజీ కౌన్సిలర్ కె. ఎస్ దయానంద్

రాజేంద్రనగర్,జులై 8(ప్రభాత ఉదయం): పేదవాడి గుండె చప్పుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అని, సంక్షేమంతో చరిత్ర లో చెరగని ముద్ర వేశారని రంగారెడ్డి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్(డేవిడ్)అన్నారు. దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా సోమవారం బుద్వేల్ బన్సీలాల్ నగర్ చౌరస్తాలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కోరని దయానంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజకీయాల్లో మహానీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి సరికొత్త చరిత్రను సృష్టించి రాజనీతిజ్ఞుడుగా నిలిచారని అన్నారు. తెలుగువారికి పరిచయం అక్కర్లేని పేరు, ఉమ్మడి ఏ పీ సీఎంగా రెండుసార్లు బాధ్యతలు స్వీకరించి, తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి వైఎస్ఆర్ అని కొనియాడారు. వైఎస్ఆర్ ప్రభుత్వ హయంలో ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీ లుగా మారాయని తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ పథకం,రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ,104,108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రీ- యంబర్స్ మెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించి దేశంలో ఆత్మ గౌరవాన్ని పెంచి, దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయ నాయకుడని ఆయన కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

### ఉడంగడ్డ లో సదాలక్ష్మి ఆధ్వర్యంలో.....

మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఉడంగడ్డ లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ. సదాలక్ష్మి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పేదల పక్షపాతిగా, అభివృద్ధి ప్రధాతగా, సంక్షేమ పథకాలే ధ్యేయంగా పనిచేసిన మహోన్నత వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.




### పరిసరాల పరిశుభ్రతతోనే

# సంపూర్ణ ఆరోగ్యం

**మొయినాబాద్ ఎండిఓ సంధ్య.**

**డెంగ్యూ, మలేరియా వ్యాధులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

మొయినాబాద్ జులై 08 (ప్రభాత ఉదయం) గ్రామాలలో వర్షాకాలం సందర్భంగా పరిసరాల పరిశుభ్రత రోడ్లపై మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మండల అభివృద్ధి అధికారని సంధ్య సూచించారు. సోమవారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ వాణి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు డెంగ్యూ, మలేరియా వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల అవగాహన సమీక్షా సమావేశాన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు, ఏఎన్ఎంలకు నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి సంధ్య, మండల ఎంపీవో వెంకటేశ్వర్రెడ్డిలు మాట్లాడుతూ గ్రామాలలో పరిసరాల పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నిత్యం గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి పారిశుధ్య కార్యక్రమాలు ప్రతి రోజు నిర్వహించాలని సూచించారు. కురుస్తున్న వర్షాల దృష్యామురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమలు రాకుండా మందు పిచికారి చేయించాలని సూచించారు. ఇళ్లలోని చెత్తను రోడ్లపై వేయకుండా, వేసిన వెంటనే రోడ్లను శుభ్రం చేయాలని పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకోని ప్రభుత్వం ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. అనంతరం మండల ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ వాణి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రజలకు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్తగా అవగాహన కల్పించామన్నారు. ఇందుకు గ్రామాల్లో ఏఎన్ఎంలు తగు ప్రొటోకాల్ పాటించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఎవరికైనా జలుబు, దగ్గువస్తే వెంటనే వారిని సందర్శించి తెలుసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ఎంపీవో వెంకటేశ్వర్రెడ్డి, మండల డిప్యూటీ తహసీల్దార్ వినయ్కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు



**వైఎస్ఆర్ ఆశయాలు సాధించాలంటే...**

## కాంగ్రెస్ కార్యకర్తలందరూ రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేలా కృషి చేయాలి

**వైఎస్ఆర్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి మాత్రమే గుర్తుకువస్తాయి**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్పల్లి, జూలై 8 (ప్రభాత ఉదయం) జన హృదయ నేత, దివంగత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ శాఖల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరై వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లోని ప్రశాంత్ నగర్, బాలాజినగర్ డివిజన్ కేపిహెచ్ బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ లలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్, సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో రెండుసార్లు ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ అనేక అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని విజయవంతంగా అమలు చేసారని, ఆయనను తెలుగు ప్రజలు ఏనాటికి మరిచిపోరని ఆయన ఎన్నటికీ తెలుగు ప్రజల హృదయాల్లో కొలువై ఉంటారన్నారు. కాంగ్రెస్ హయాంలో వైఎస్ఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ప్రధానంగా ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, ఫీజు రీయంబర్సుమెంటు, రైతులకు రుణ మాఫీ,108,104, జలయజ్ఞం, పావలా వడ్డీకే రుణాలు తదితర సంక్షేమ కార్యక్రమాలతో ఆయన ప్రజల మనస్సును గెలుచుకున్నారని అన్నారు. వైఎస్ఆర్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి మాత్రమే గుర్తుకువస్తాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్ర కరువు కాటకాలతో అల్లాడుతున్న సమయంలో రాష్ట్రమంతా పాదయాత్ర నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధుగౌడ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కేపిహెచ్ బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, వైఎస్ఆర్ అభిమాన సంఘం మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దివంగత ప్రజానేతకు వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘనంగా నివాళులర్పించిన శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్



కూకట్పల్లి, జూలై 8 (ప్రభాత ఉదయం) దివంగత మహానేత డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా పాపిరెడ్డి నగర్ లోని వైఎస్సార్ విగ్రహం వద్ద తెట్టెబావి ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరి లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.చంద్రారెడ్డి, అడ్వైజర కె.వి.రాజు, మహేష్ గౌడ్, ఎం.కనకా రెడ్డి, శంకర్ రెడ్డి మల్లేష్, రాజిరెడ్డి, హిరమాయా, లక్ష్మక్క, సులోచన, లావణ్య, సాయి,రమణారెడ్డి, లింగారెడ్డి, దామోదర్ రెడ్డి, విక్కీ రెడ్డి, వైఎస్ ఆర్ తెలంగాణ అభిమానులు ఘన నివాళులు అర్పించి అనంతరం కేక్ కటింగ్ చేసి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు



శంషాబాద్ పట్టణ కేంద్రంలో డాక్టర్ వైఎస్ఆర్ కు నివాళులర్పిస్తున్న నాయకులు రఘునాథ్ రెడ్డి

## చిరస్మరణీయుడు వైయస్సార్

**దేవి రెడ్డి రఘునాథ్ రెడ్డి**

శంషాబాద్,జూలై 8( ప్రభాత ఉదయం) దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను శంషాబాద్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి జయంతి ని పురస్కరించుకొని శంషాబాద్ హిందూ వికాస్ గణేష్ ఉత్సవ్ కమిటీ, అధ్యక్షులు దేవిరెడ్డి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో శారదావిద్యా మందిరం, జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ నందు 900 మంది విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు . రాజశేఖర్ రెడ్డి పై ఉన్న అభిమానంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఆయన ప్రజలకు చేసిన సేవ ఆయన హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా ఉంటాయని రఘునాథ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సబ్జి రాజు, పృథ్వి, సుబ్బరాజు, లవకుశ రెడ్డి, లక్ష్మణ్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్, సిద్దు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సమాజానికి ఉపయోగపడేలా

## పరిశోధనలు నిర్వహించాలి

**చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్**

**ఆచార్య క్రిష్టఫర్. శ్రీలేఖకు డాక్టరేట్ ప్రధానం**




మొయినాబాద్ జులై 08 (ప్రభాత ఉదయం) సమాజానికి ఉపయోగపడేలా పరిశోధనలు నిర్వహించినప్పుడే ఆ పరిశోధనలకు గుర్తింపు లభిస్తుందని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య క్రిష్టఫర్ అన్నారు. మండల పరిధిలోని హిమాయత్ నగర్ సమీపంలో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో కోనకంటి శ్రీలేఖ జీవ సాంకేతిక శాస్త్ర విభాగంలో ఇన్ విట్రో డెటర్మినేషన్ ఆఫ్ అంటీక్యాన్సర్ యాక్టీవిటిస్ ఆఫ్ డైఐరైడ్ ఎప్టా నైట్స్ డేరైట్స్ ఫ్రమ్ గరుగా టిన్నట రాక్సు అనే అంశంపై ప్రొఫెసర్ సి.మురళీకృష్ణ పర్యవేక్షణలో కొనకంటి శ్రీలేఖ పరిశోధన చేశారు. ఈసందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ క్రిస్టఫర్ కోనకంటి శ్రీలేఖను అభినందించి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి డాక్టర్ సాత్వికరెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్, జగదీశ్వర్, సుందర్రామ్, రాజు, నబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



### పేదరిక నిర్మూళనలకు సామాజిక సేవలు

# ఎంతో అవసరం

**హైదరాబాద్ షాలివాహన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరయ్య ప్రజాపతి.**

**హిమాయత్ నగర్ యువకుడికి ప్రతిభా పురస్కారం**

మొయినాబాద్ జులై 08 (ప్రభాత ఉదయం) సమాజ సేవ, ఉపాధి కల్పించడంతోనే పేదరిక నిర్మూళనకు సహకరించిన వారు అవుతారని హైదరాబాద్ షాలివాహన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరయ్య ప్రజాపతి అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ గ్రామంలో గత 15 సంవత్సరాల నుంచి శివమంజు క్లే ఐడల్ మ్యానూ ఫ్యాక్చర్ బ్రెదర్స్ మట్టి గణపతి విగ్రహాలను హెూల్ సెల్ ధరలకే విక్రయించడంతో పాటు నగరంలోని పలు ప్రభుత్వ సంస్థలకు స్వచ్ఛంద సంస్థలకు లక్షల మట్టి గణపతులను ప్రతి సంవత్సరం విక్రయిస్తున్నారు. ఈ గణపతులు తయారు చేయడానికి పలువురికి జీవనోపాధి కల్పిస్తు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతులను తయారు చేస్తుండడంతో గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళపై నగరంలో మట్టి గణపతులను చూసి శివ మంజు క్లే ఐడల్ మ్యాన్యూఫ్యాక్చర్ నిర్వహకులైన శివను గవర్నర్ తమిళపై అభినందించారు. దీంతో షాలివాహన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వరకవి సిద్ధప్ప జయంతి వేడుకల్లో భాగంగా తొలి తెలుగు తెలంగాణ రాష్ట్ర షాలివాహన సామాజిక కవి అయినటువంటి సిద్ధప్ప జయంతిలో భాగంగా పలువురి యువకులను అభినందిస్తు వారు చేస్తున్న సేవలు, పలువురికి జీవనోపాధి కల్పిస్తున్న వారిని గుర్తించి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కులవృత్తి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో ప్రతిభకనబరిచిన వారిలో పర్యావరణ పరిరక్షణకు ఉపయోగిస్తున్న మట్టి గణేషుల తయారీని అభినందిస్తు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివ మంజు క్లే ఐడల్ హిమాయత్నగర్ వారిని ఘనంగా సన్మానించి షీల్డ్ బహుకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరయ్య ప్రజాపతి మాట్లాడుతూ సామాజిక సేవ, కళారంగం, క్రీడా రంగం, కులవృత్తి, వాణిజ్య రంగం, కవులు, రచయితలు, నృత్యాలు, సంగీతం, చిత్రలేఖన, శిల్పిలో వారి కృషి పట్ల అభినందిస్తు ప్రతిభకనబరిచిన షాలివాహన పురుషులను పురస్కారంతో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. సమాజంలో అందరికి ఉపయోగపడేలా ఉన్నవాటిని నిర్వహించినప్పుడే వారికి మంచి గుర్తింపు లభిస్తుందని సూచించారు. మట్టి గణపతులను తయారీలో శివ మంజు క్లే ఐడల్ మ్యానూ ఫ్రాక్చర్ హెూల్సేల్ ధరలకే నగరంలోని ప్రభుత్వ సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో విక్రయిస్తున్నారని గుర్తించి సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ట్రస్ట్ డెవలప్మెంట్ అధికారి లక్ష్మీరాజ్యం, ట్రస్ట్ సభ్యులు రాజు, వెంకటరామయ్య, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్లో ఆదివారం రాత్రి వరకు కొనసాగిన జగన్నాథ రథయాత్ర

బుద్వేల్, జూలై8(ప్రభాత ఉదయం): అత్తాపూర్ లో ఆదివారం రాత్రి భగవాన్ జగన్నాథ రథయాత్ర కనుల పండువగా జరిగింది. వందలాది మంది భక్తులు ఈ రథయాత్రలో పాల్గొన్నారు. కోలాటం ఆటలు , భజన పాటలతో అత్తాపూర్ పరిసరాలు మారుమోగాయి. పూజలలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు . ర్యాలీ లో మజ్లీస్ నాయకులు ప్రవీణ్ నావేందర్ పాల్గొన్నారు. అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ వెంకట్రామిరెడ్డి , ఎస్సై శ్రీనివాస్ లు దగ్గర ఉండి బందోబస్తు ను పర్యవేక్షించారు.



అత్తాపూర్ లో జరిగిన జగన్నాథ రథ యాత్రలో పాల్గొన్న అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ వెంకట్రామిరెడ్డి, తదితరులు



శోభాయాత్ర లో పాల్గొన్న భక్తులతో పోలీసులు

# ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ


గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ అయిన 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ ను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆవిష్కరించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు ధరకాస్తు చేసుకునే సమయం వచ్చేసిందని, ముఖ్యంగా గ్రామీణ ఆవిష్కర్తలు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం తెలంగాణ అంతటా ఆవిష్కరణల కోసం పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు అంకితభావంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ మేరకు ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్ ను కలెక్టర్ లాంచ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోంది. అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో నివసిస్తున్న వారిని, వారి అద్భుతమైన ఆలోచనలు మరియు ప్రాజెక్టులను సమర్పించమని ప్రోత్సహిస్తున్నాము. ఈ సంవత్సర కార్యక్రమం ఇప్పటి వరకు అత్యంత విస్తృతమైనదిగా ఉండబోతోంది, విస్తృతమైన ప్రేక్షకులను చేరుకుంటుంది మరియు మొగ్గతున్న నూతనోన్ముఖులకు బలమైన మద్దతు వ్యవస్థను అందిస్తుంది. ఈ ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలు అన్నింటికీ ఆగస్టు 15న అవార్డు ప్రధానోత్సవం ఉంటుంది. ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా విస్తృత ప్రేక్షకులను చేరుకునే దశగా మిగిలిపోతుందని హామీ ఇస్తుంది. గ్రామీణ ఆవిష్కర్తలను సాధికార పరచడంపై దృష్టి సారించి, ఈ కార్యక్రమం 33 జిల్లాలన్నింటినీ కవర్ చేయాలని, 3000లకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నమవ్వాలని మరియు 1 కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా జిల్లాకు ఒకరి చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తోంది - ఇన్నోవేషన్ మిత్రాలుగా. మూడు నెలల కాలానికి (జులై-సెప్టెంబర్ 2024) ఆన్-గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసే ఈ మిత్రాలు, జిల్లా అధికారులు, ఎన్జీఓలు, పౌర సమాజ సంస్థలు , గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమవడంలో కీలక పాత్ర పోషిస్తారు. తెలంగాణ మారుమూల గ్రామాల్లో కూడా ఆవిష్కరణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావటమే వారి లక్ష్యం.



పోస్టర్ ను విడుదల చేస్తున్న కలెక్టర్ బి ఎస్ సంతోష్

ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియ సులువుగా, అనుకూలంగా ఉండేలా రూపొందించబడింది. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 ఈ నంబరుకు పంపించవచ్చు. దయచేసి దరఖాస్తులో ఈ క్రింది సమాచారం ఉండేలా చూసుకోండి: పేరు, వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్), ఆవిష్కరణ యొక్క విధులను ప్రదర్శించే రెండు వీడియోలు. మీ వివరాలు పంపించేందుకు ఆఖరి తేది ఆగస్టు 3, 2024. ఇతర వివరాలను తెలుసుకునేందుకు వాణి బుద్ధవారపు, మేనేజర్ తెలంగాణ రాష్ట్ర ఇన్నోవాషన్ సెల్‌కు కింద చూపన సెల్ నెంబర్ కు సంప్రదించాలి అన్నారు.

pr-tsic@telangana.gov.in 9441191829



డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

## జననేత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

### పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రారెడ్డి

కూకట్‌పల్లి, జూలై 8 (ప్రభాత ఉదయం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన హాజరై వైయస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ... వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలతో పేద ప్రజలు ఎంతగానో లబ్ధి పొందారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని చంద్రారెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో బస్తి సలహాదారులు కె.వి. రాజు, నాయకులు తట్టబావి ఆనంద్, మొగుళ్ల కనక రెడ్డి, డాకూరి తిరుపతి రెడ్డి, శంకర్ రెడ్డి, మల్లేష్ మేస్త్రి, రాజిరెడ్డి, హిరమాయ మేస్త్రి, లక్ష్మక్క, సులోచన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



పదవి కాలం పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి

## ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ ప్రగతి: మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి

### స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిదే కీలకం

కొత్తకోట, జూలై 8(ప్రభాత ఉదయం) ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ ప్రగతి సాధ్యమవుతుందని దేవరకద్ర నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఇటీవల పదవి కాలం పూర్తి చేసుకున్న జెడ్ పి టి సి, ఎంపీపీ, ఎంపీటీసీ, కో ఆప్షన్ సభ్యులు, మార్కెట్ చైర్మన్, మార్కెట్ డైరెక్టర్ల లను అన్నాసాగర్ గ్రామంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి సన్మానించారు.




సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ నర్సింగరావుకు వినతిపత్రం అందజేస్తున్న కెవిపిఎస్ నాయకులు

## సాంఘిక సంక్షేమ వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం) జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గట్టు మారేన్న రాజు కోరారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, కస్తూర్బా గురుకుల వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతీ గృహాలు తెరచి మూడు వారాలు గడుస్తున్నా జిల్లాలో ఇప్పటివరకు కొత్త మెనూ ఏర్పాటు చేయలేదని పాత మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యతలేని భోజనం పెడుతున్నారని విమర్శించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి వసతి గృహాల్లో కొత్త మెనూ ఏర్పాటు చేయడానికి సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారులను ఆదేశించాలని కోరారు. జిల్లాలో 29 ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు ఉన్నాయని వాటిలో విద్యార్థులు దాదాపు 4,000 మంది ఉన్నారని,వసతి గృహాలలో ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులు భర్తీ చేయాలని 9 వసతి గృహాలకు వార్డెన్లు లేక ఇన్చార్జిలతో కొనసాగిస్తున్నారని అన్నారు బిసి వసతి గృహాలకు ఫిల్టర్ నీళ్ల కోసం మిషన్ వచ్చిన ఉపయోగించడం లేదని,రాత్రి వేళల్లో కరెంటు పోతే విద్యార్థులు అంధకారంలో ఉండకుండా ప్రభుత్వం నుండి ఇన్‌వేటర్ వచ్చిందని వాటిని ఉపయోగించడం లేదని, సోలార్ లైట్లు వచ్చిన వసతి గృహంలో బిగించలేదని అన్నారు. సొంత భవనాలు లేని వసతి గృహాలకు సొంతభవనాలు ఏర్పాటు చేయాలని, వసతి గృహాలలో మెస్ కమిటీ, స్పోర్ట్స్ కమిటీ లాంటి కమిటీలు ఏడు వేయాలని కోరారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణ జిల్లా అధికారులు చేయడం లేదని దీనివల్ల కొంతమంది వార్డెన్లు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని అన్నారు. గత నెల 18 నుండి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు సర్వేలో గుర్తించిన సమస్యలపై దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు విద్యార్థులకు ప్రభుత్వం నుండి రావాల్సిన నోటుబుక్కులు, బట్టలు,దుప్పట్లు, పెట్టెలు, గ్లాసులు, ప్లేట్లు, చెప్పులు,, బ్యాగులు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు,పెన్సిళ్లు ఇంకా ఇవ్వలేదని అన్నారు. వసతి గృహాలలో స్నానపు గదులు మరుగుదొడ్లు లేక విద్యార్థులు మలమూత్ర విసర్జనకు ఆరు బయటకు పోతున్నారని వసతి గృహాలలో సుదీర్ఘకాలం పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నిధులు కేటాయించాలని కోరారు లేనియెడల విద్యార్థులతో కలిసి ఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. విజయకుమార్, ఎల్కూర్ సవరణ, కర్రెప్ప,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ డాక్టర్ వైయస్సార్ హయంలోనే ప్రగతి, పేదలకు సంక్షేమ ఫలాలు

### కొత్తకోటలో వైయస్సార్ కు ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట, జూలై 8(ప్రభాత ఉదయం) స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రగతి, పేద ప్రజలు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందారని కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం స్వర్గీయ మాజీ సీఎం వైఎస్సార్ జయంతి సందర్భంగా కొత్తకోట మండలం అమడబాకుల శివారు కొత్తకోట పోలీస్ స్టేషన్ సమీపంలో గల స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా వాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, కొత్తకోట మండల మాజీ జెడ్పిటిసి డాక్టర్ పి జె బాబు మాట్లాడుతూ... డాక్టర్ వైయస్సార్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కార్యదర్శులు ఎన్ జె బోయజ్, పాపయ్య గారి కృష్ణారెడ్డి , జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వి శ్రీనివాస్ రెడ్డి, కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మేస్త్రి శ్రీనివాస్, చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, రాణి పేట మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సలీం ఖాన్,మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , రాష్ట్ర ఫిషర్ మ్యాన్ కార్యదర్శి సంద వెంకటేష్, కొత్తకోట మండల ప్రచార కార్యదర్శి పి. మోహన్ రెడ్డి , కొత్తకోట పట్టణ కార్యదర్శి పి రవీందర్ రెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి , బి సి సెల్ పట్టణ అధ్యక్షులు కరాటే శీను, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఇజాజ్ అలీ, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు వి శ్యామ్,మాజీ డైరెక్టర్ పి నరేందర్ సాగర్,కరాటే పెంటన్న యాదవ్ , డబ్బు లక్ష్మన్న, కదిరి సాయిలు యాదవ్, ముంత సాయిలు యాదవ్, జి సాయిరాం యాదవ్ ,జె సుభాష్, ఎం భాస్కర్ , లక్సయ్య, , గంగు రంగారెడ్డి, శివ కుమార్ రెడ్డి, జె జాన్, రాము, కదిరి మహేష్, సిరాజ్ భాయ్, పెంటన్న యాదవ్, సాయిలు యాదవ్, విశ్వనాథం, కానయపల్లి గోకరన్న, సిమ్మి యాసోన్, సైకిల్ షాప్ జబ్బార్, టైలర్ గఫార్, సిరాజ్ బాయ్ , సజాద్ అలీ, ఎండి.ముజీబ్, ఎండి తయాబ్, కొత్తకోట పట్టణ సహాయ కార్యదర్శి మతిన్, అజ్జు, అలీమ్, మహేష్, భాస్కర్, కొత్తకోట పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఇజాజ్ అలి,బాబు,కర్ణ కుమార్, జి .రాములు, రాముడు,కృష్ణయ్య, మధ్యమొని అంజన్న యాదవ్, కదిరే మహేష్, , రవి, అంజి, సాయికుమార్, డి.శ్రీకాంత్, ముద్దు నవీన్ రెడ్డి ,దిలీప్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి , కురుపయ్య, శ్రీనివాసులు, మండల సోషల్ మీడియా కన్వీనర్ బి. రమేష్ , సోషల్ మీడియా కన్వీనర్ కార్తీక్ గౌడ్ , మీడియా కన్వీనర్ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




స్వర్గీయ మాజీ సీఎం వైయస్సార్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్సార్ చేసిన సేవలు మరువలేనివి

### పార్టీలకతీతంగా తరలివచ్చిన నేతలు... మహానేత వైయస్సార్ కు ఘన నివాళులు...

### వైయస్సార్ సంక్షేమ పథకాలను కొనియాడిన నేతలు

### వైయస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి....

### కాంగ్రెస్ నేత శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, జూలై 8 (ప్రభాత ఉదయం): దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు పొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ స్టాప్ లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు బండి రమేష్, టి పి సి సి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం లక్ష్మయ్య, వైఎస్ అభిమాన సంఘం నాయకులు వైయస్సార్ అభిమాన సంఘం నాయకులు శివారెడ్డి, నారాయణరెడ్డి, కటిక రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చల్లా మధుసూదన్ రెడ్డి, ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి, అరవింద్ రెడ్డి, బి ఎల్ ఎన్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, ఉపేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ ల సారధ్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా హాజరై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరు



ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలను కొనియాడారు. సిద్ధాంతం ప్రకారం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన పరిపాలనలో ఎన్నో సమూలమైన మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ ఆశించిన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఫణీంద్ర వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సంజీవరావు, మేకల మైఖేల్, సునీల్ యాదవ్, మేకల మైఖేల్, తమ్మినేని ప్రవీణ్, అబ్దుల్ బాకీ, పొడుగు అప్పారావు, పిడికిటి గోపాల్ చౌదరి, బొత్స మల్లేశ్వరరావు, మణి తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ప్రజల నుండి సమస్యలు వింటున్న కలెక్టర్ బి.ఎస్ సంతోష్

## ప్రజావాణి సమస్యలను తత్వమే పరిష్కరిస్తాం

### కలెక్టర్ బిఎస్ సంతోష్ .. ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి 45 ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగరావులతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిఘటన పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం సీఐటీయూ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతిఘటన పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. జూలై 10న జరిగే దేశవ్యాప్త ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ భవన నిర్మాణ కార్మికులు, ఆశా వర్కర్లు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ




నిత్యం వివిధ రకాల సేవలు అందిస్తున్నారని మళ్లీ ప్రభుత్వం కొత్తగా ఆశ వర్కర్లకు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం సరైనది కాదన్నారు. అదనపు పని భారాలు మోపడమే కాకుండా కనీస వేతనాలు ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు. పరీక్షలతో సంబంధం లేకుండా తక్షణమే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను నిర్మాణరంగ కార్మికులకు ఖర్చు చేయకుండా ప్రభుత్వం నిధులను దారి మళ్లిస్తున్నదని ప్రభుత్వ బాధ్యతరాహిత్యానికి ఇది నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వము చట్టాన్ని సమగ్రంగా మార్చివేసి నిర్మాణంగా కార్మికులకు సంక్షేమ పథకాలను దూరం చేసే విధంగా చట్టంలో మార్పులు తీసుకొచ్చిందని విమర్శించారు విమర్శించారు. జిల్లాలో కూడా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలకు సవరణ చేస్తూ వారిని బానిసలుగా చేస్తూ దోపిడీ చేసుకుంటున్నా కేంద్ర ప్రభుత్వ దమన నితి కి వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రతిఘటన పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని జులై 10న జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మమ్మ, శశి కళ లక్ష్మీశారద, హుస్సేనమ్మ, భవన నిర్మాణ కార్మికులు తిమ్మప్ప, లోకేష్, వెంకటేష్, మద్దిలేటి, రామకృష్ణ, గోవిందు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

### పూలమాలలు వేసి నివాళులర్పించిన జిట్టా సునీల్ కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, జూలై 8 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ లో దివంగత నేత ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్ . రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు బాలాజీ నగర్ విగ్రహం వద్ద రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కూకుట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, ప్రతాప్ రెడ్డి, ప్రకాష్ , బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ, స్వరూప గౌడ్, మారుతి, మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి రాహుల్ సింగ్, కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరి ,యూత్ కాంగ్రెస్ మరియ నాయకులు జాంగిర్, సుశీల్ యాదవ్, శ్రావణ్, విఘ్నేశ్, ప్రభు, భాస్కర్, నిరంజన పాల్గొన్నారు




మాజీ సీఎం వైయస్సార్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ కు కేక్ కట్ చేయించి తినిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH.** “**RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.